## 11. Chapter 4 - Slokam 14

na ma:m karma:ni limpanthi
    na me: karmaphale: spruha: |
ithi ma:m yo:bhi ja:na:thi
    karmabhirna sa baddhyathe: ||

న మాం కర్మాణి లింపన్తి న మే కర్మఫలే స్పృహా |
ఇతి మాం యోఽభిజానాతి కర్మభిర్న స బధ్యతే ||

తా: దేవ, మనుష్యాది విచిత్రరూపములతో జీవులను సృష్టించుట నాయొక్క పని. నేను ఈ కర్మను దుఃఖించుచునో, పక్షపాతముతోనో కాక, వారినుండి ఒక ఫలమేదియు ఆశించక, కేవలము వారిని పాపవిముక్తులను చేయుటకుగాను, దయతో చేయుచున్నాను. కనుక ఒకనిని మంచిగ, మరొకరిని చెడుగ సృజించితినను దోషము నన్నంటదు. అనగా కర్మలు చేయుచున్నాను గాని వాని ఫలముపై ఆశలేకుండుటచే ఆ కర్మలు నన్నంటవు. అట్లే ఆయా దేవ, మనుష్యాది యోనులందు జన్మించిన జీవులకును తగిన కర్మలు కొన్ని ఉన్నవి. వాటిని ఆయా జీవులు అయ్యో! నేనిది చేయవలెనాయని దుఃఖించల, కొన్నిటియందు పక్షపాతములేక, ఫలమునందాశలేక ఆచరించినచో, నావలెనే వారూనూ కర్మలను చేసిననూ అవి బంధించక, పాప బంధమునుండి విముక్తులను చేయును.

There is no work that affects Me; nor do I aspire for the fruits of action. One who understands this truth about Me also does not become entangled in the fruitive reactions of work.

**The Dew of Essence విశేషార్థము**

**Any deed done with the consciousness of expecting its fruit is bondage.**

ఫలస్పృహతో చేసే ఏపనైనా పట్టి బంధించేదే.